














# బ్రిటన్‌లో పాలమూరు ఎన్నారై ఫోరం

లండన్: ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన మహబూబ్‌నగర్ జిల్లాలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టేం దుకు బ్రిటన్‌లోని ప్రవాసులు పాలమూరు ఎన్నారై ఫోరంను స్థాపించారు. ఈ ఫోరం



మొదటి సమావేశం డిసెంబర్ 21న లండన్‌లోని పప్పడమ్ రెస్టారెంట్‌లో జరిగింది. ఫోరం కన్వీనర్ సురేష్ మంగళగిరి ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సంస్థ ద్వారా వ ంహబూబ్‌నగర్ జిల్లాలో చేపట్టనున్న కార్యక్రమాల గురించి స్వాగతోపన్యాసంలో సురేష్ వివరించారు.

తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (తాల్) ట్రస్టీ సభ్యుడు, ఫ్రెండ్స్ ఆఫ్ ఇండియా(ఆంధ్రప్రదేశ్ అనుకూల సంస్థ) సలహాదారు బి. రామానాయుడు ఫోరం విధి విధానాలను, లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న సభ్యులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఫోరంకు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని హామీయిచ్చారు.

ఈ సమావేశానికి 'తాల్' వ్యవస్థాపక సభ్యుడు, యూరోపియన్ తెలుగు అసోసియేషన్ మెంబర్ పవ న్ కుమార్ బాదకాల సమర్పకుడిగా వ్యవహరించారు. తదుపరి సమావేశంలో పాలమూరు ఎన్నారై ఫోరం ఎజెండా ఖరారు చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

Back to Listing Page

(0) Comments so far

**కామెంట్స్**

Post Your Comments:

Submit






Entire Contents © 2008 Sakshi